# కాంగ్రెస్ వస్తే కరెంట్ కాటకలుస్తది



రాయపట్నంలో ప్రజా ఆశీర్వాదయాత్రలో మాట్లాడుతున్న మంత్రి ఈశ్వర్

- మూడు గంటలు కావాలా..? 24 గంటల విద్యుత్ కావాలా..?
- మీరే నిర్ణయం తీసుకోండి
- లోన్లు కట్టకపోతే దర్వాజలు పీక్కపోయిన చరిత్ర వాళ్లది
- కానీ రైతులకే డబ్బులు ఇస్తున్న గొప్పతనం బీఆర్ఎస్‌ది
- ఓటు మీ తలరాతను మారుస్తది.. ఆలోచించి వేయండి
- ధర్మపురి, బుగ్గారం మండలాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర

ధర్మపురి, నవంబర్ 22: 'కాంగ్రెస్ వస్తే కరెంట్ కాటకలుస్తది. తెలంగాణ మళ్లీ అంధకారమైతది. ఎవుసానికి మూడు గంటలే ఇస్తామని ఆ పార్టీ నాయకులు బాజాప్తా చెబుతున్నరు. మీకు మూడు గంటలు ఇచ్చే పార్టీ కావాలా..? 24 గంటలు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా.. మీరే ఆలోచించుకోండి' అంటూ ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం ధర్మపురి మండలం రాయపట్నం, తిమ్మాపూర్, బూరుగుపల్లి, బుగ్గారం మండలం చిన్నాపూర్, సందయ్యపల్లి, బుగ్గారంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించగా, ఆయా గ్రామాల్లో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో రైతులు వ్యవసాయ అవసరాలకు చేసిన అప్పులు కట్టకపోతే దర్వాజలు పీక్కపోయిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దైతే, రైతుకు రైతుబంధు, రైతుబీమా అమలు చేసి వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసిన గొప్ప చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని చెప్పారు. 'మీ ఓటు తలరాత మార్చడంతో పాటు భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని, ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓటేయాలని వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలు నమ్మి ఆగం కావద్దన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు నిండాయని, ఎందరో ప్రధానులు, సీఎంలు పాలన చేస్తూ వచ్చారని, తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో, ఎవరైనా చేశారా.. ప్రజలు గమనించాలని సూచించారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణ అంధకారమవుతుందన్నారు. కర్ణాటకలో 20గంటల కరెంటు అని చెప్పి 5గంటలే ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రం కర్ణాటకలో నీళ్లులేవని, రైతుబంధు లేదని, రైతుబీమా లేదని విమర్శించారు. అక్కడ పేదింటి ఆడపిల్ల పెండ్లి చేసుకుంటే కల్యాణలక్ష్మి ఇవ్వడం లేదని, మరి ఇక్కడ ఎలా ఇస్తారో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ రాజ్యంలో అన్నీ అరాచకాలేనని, మళ్లీ ఆ దరిద్రం మనకు అవసరమా..? అని ప్రశ్నించారు. అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషిచేస్తున్న బీఆర్ఎస్‌కే మద్దతు పలుకాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పేదలకు మేలు జరుగుతుందని, విజయానికి నాంది పలుకుతుందన్నారు.

### మోటర్లకు మీటర్లు పెట్టే బీజేపీ అవసరమా..?

తెలంగాణలో వ్యవసాయ బావుల వద్ద, బోర్ల వద్ద మోటర్లకు మీటర్లు పెట్టనందుకే రాష్ట్రానికి రావల్సిన రూ.25వేల కోట్లను కేంద్రం కట్ చేసిందని, ఈ విషయం స్వయంగా కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ఒప్పుకున్నారని మండిపడ్డారు. తెలంగాణపై ఓ వైపు కాంగ్రెస్, మరో వైపు బీజేపీ కక్ష కట్టాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇంటిపార్టీ బీఆర్ఎస్‌కే ఓటువేయాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గాన్ని ఒక పంట పొలంలా చూసుకుంటున్నానని, ఇన్నేండ్ల కాలంలో మీలో ఒకడిగా ఉంటూ వచ్చానని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఇక్కడ డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీలు బాధినేని రాజేందర్, బత్తిని అరుణ, ఎంపీపీలు బాధినేని రాజమణి, ఎడ్ల చిట్టిబాబు, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సౌళ్ల భీమయ్య, సత్యనారాయణరావ్, పీఏసీఎస్ చైర్మన్ సౌళ్ల నరేశ్, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి, సుచేందర్, బుగ్గారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గాలిపెల్లి మహేశ్, మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, సర్పంచులు ఈర్ల చిన్నక్కమొండయ్య, కాళ్ల శేఖర్, కంది తిరుపతి, ఎంపీటీసీ కాళ్ల సత్తయ్య ఉన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలతో ప్రమాదం

- రాష్ట్రం అధోగతి పాలవుతుది
- వాళ్లవన్నీ మోసపూరిత మాటలే
- ఏండ్లకొద్ది రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించి చేసిందేమీలేదు
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఇబ్రహీంపట్నంలో ప్రచారం



గోదూర్‌లో బతుకమ్మలతో డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 22: 'జాతీయ పార్టీలని చెప్పుకుంటూ, అదిచేస్తాం.. ఇది చేస్తామని ప్రజలను నమ్మబలికే బీజేపీ, కాంగ్రెస్‌లతో రాష్ట్రానికి చాలా ప్రమాదం. రాష్ట్రం అధోగతి పాలవుతుంది. అంధకారంలోకి వెళ్లిపోతుందని' కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ 60 ఏండ్లు పాలించి చేసిందేమీ లేదని, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రస్తుత బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి రూపాయి పనైనా చేసిందా..? అని దుయ్యబట్టారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ కుదుట పడుతున్నదని, మళ్లీ కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్ గ్రామాల్లో ప్రచారం చేయగా, ఆయా గ్రామాల్లో నాయకులు, ప్రజలు, యాదవులు ఘన స్వాగతం పలికారు. గొర్రెపిల్లను బహూకరించి, సత్కరించారు. ఆయా గ్రామాల్లో సంజయ్ మాట్లాడారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. మనం వేసే ఓటు మన భవిష్యత్తుతో పాటు మన పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఆలోచించి పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని కోరారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని బాజాప్తా చెబుతున్నాడని, చాలుతదా..? మీరే ఆలోచించుకోవాని రైతులకు సూచించారు. మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? 24 గంటలు కరెంటు ఇచ్చే సీఎం కేసీఆర్ కావాలా ఒక్కసారి ఆలోచించుకోవాలని సూచించారు. బీజేపీ నాయకులు కులాల, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారన్నారు. ఎంపీగా గెలిచిన అర్వింద్ ఈ ప్రాంతానికి ఏం చేశాడని ప్రశ్నించారు. ఏ గ్రామంలోనైనా రూపాయి పనిచేశాడా..? చెప్పాలన్నారు. ఎన్నికలు వచ్చాయని కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయమాటలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, నమ్మితే గోసపడుతారని సూచించారు. తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, మీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గంలో ఐటీ హబ్ ఏర్పాటు చేశానన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుంటే, ఉద్యోగాల బాధ్యత తనదేనని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జాజాల బీమేశ్వరి, వైస్‌ఎంపీపీ లక్ష్మారెడ్డి, సర్పంచులు సోమ ప్రభాకర్, సున్నం నవ్యశ్రీ, నేరేళ్ల హేమలత, జున్ను బాయ్, తలారి మనిష, గుంటి లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు కంతం రమేశ్, జాజాల జగన్‌రావు, దశరథ్‌రెడ్డి, నేమూరి సత్యనారాయణ, తీగల రాజేందర్‌రెడ్డి, చిన్నారెడ్డి, సుమన్, గణేష్, నరేష్, స్వామి, పురుషోత్తం, నేరేళ్ల దేవేందర్, ఆనంద్, డాక్టర్ పెంట లింబాద్రి, సత్యం, శివరాజం, గుంటి దేవయ్య, మహేశ్, జీవన్, రెబ్బటి రాజేందర్ పాల్గొన్నారు.

# దొంగ హామీలు.. ఝూటా మాటలు

- కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం ● మరోసారి ఆశీర్వదించండి..
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్ కుమార్
- జగిత్యాల మండలంలోని కార్నర్ మీటింగ్‌లు



జగిత్యాల మండలం మోరపెల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 22: 'కాంగ్రెస్ చెబుతున్నవి అన్నీ అబద్ధాలే. అధికారం కోసం దొంగహామీలిస్తున్నరు. రాష్ట్రాన్ని ఏండ్ల కొద్ది పాలించి పేదలకు రూపాయి సాయం చేయనోళ్లు.. పేదింటి ఆడబిడ్డ పెండ్లికి తులం బంగారం ఇస్తామంటే ఎట్ల నమ్ముతరు. వాళ్లు ఏది ఇవ్వరు. ఏం చేయరు. నమ్మితే మోసపోతరు' జాగ్రత్త అంటూ జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్ ప్రజలకు సూచించారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి, మోరపెల్లి, చల్‌గల్, చర్లపెల్లి, హస్నాబాద్ గ్రామాల్లో బుధవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి, మాట్లాడారు. నాడు కరువు ప్రాంతంగా ఉన్న తెలంగాణను నేడు దేశానికి అన్నంపెట్టే రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత కరంటు సరఫరా, చెరువులకు పూర్వవైభవం తేవడంతో భూగర్భ జలమట్టం పెరిగిందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నేడు భూమికి బరువయ్యేలా పంటలు పండుతున్నాయన్నారు. వరి కోతల సమయం కావడంతో ఎక్కడ చూసినా ధాన్యపు రాశులే కనపడుతున్నాయన్నారు. గతంలో తాటిపెల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువకు రైతులు మోటర్లు పెట్టుకొని పంటలకు నీరందించుకుంటే అధికారులు కరెంట్ కట్ చేశారని, విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో రాష్ట్రంలోని ఏ కాలువకు రైతులు మోటర్లు పెట్టుకున్నా కరంటు కట్ చేయవద్దని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్, బీజేపీల పాలనను చూశారని, వాళ్ల పాలనలో వ్యవసాయానికి కరంటు ఎలా ఇచ్చారో.. ఎన్ని కష్టాలు పడ్డారో గుర్తుంచుకోవాలని సూచించారు. వ్యవసాయానికి 3గంటల కరంటు సరిపోతుందని, 10హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, మూడు గంటల కరంటు సరిపోతుందా..? 10హెచ్‌పీ మోటర్లు రైతులకు భారం కాదా..? ఒకసారి ఆలోచించాలన్నారు. తానొక్కటే అడుగుతున్నానని, గతంలో భూములకు సాగు నీటి సిస్తు వసూలు చేసి కరంటు కోతలు విధించిన కాంగ్రెస్ కావాలా..? వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా..? ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్ రూ.5వేలకు పెంచుతామని, దివ్యాంగులకు కూడా రూ.6వేలు చేస్తామని, సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు రూ.3వేల భృతి, భూమిలేని నిరుపేదలకు రైతు బీమా తరహాలోనే రూ.5లక్షల ఉచిత బీమాను అందిస్తామని, రేషన్ ద్వారా సన్న బియ్యం, రూ. 400కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామన్నారు. హామీలన్నీ అమలు చేసిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడుగుతామన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని, రోడ్లు వేశామన్నారు. జగిత్యాల నుంచి కిష్టంపేట దాకా రోడ్డు బాకీ పడిందని, మళ్లీ గెలిపిస్తే వేయిస్తానన్నారు. కాగా, ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల్లో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ మాజీ మంత్రి రాజేశంగౌడ్, బీఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు దావ సురేష్, బీఆర్ఎస్ జగిత్యాల అర్బన్ మండలాధ్యక్షుడు సురేందర్‌రావు, సర్పంచులు బొల్ల సత్తమ్మ, ఎల్ల గంగనర్సు, నాడెం రత్నమాల, లక్ష్మణ్‌రావు, తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్ ఉన్నారు.



మోరపెల్లిలో కుట్టు మిషన్ కుడుతూ ఓటు అభ్యర్థిస్తున్న జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్